మది నిండా మువ్వన్నెల జెండా

ఘనంగా 78వ స్వాతంత్య్ర దినోత్సవం ● వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు

వినీల గగనంలో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేళ భీమిలి త్రివర్ణ శోభి తమైంది. భరతమాతకు జేజేలు పలికిన విద్యార్థులు స్వాతంత్య్ర సమరయో ధులకు మనసారా నివాళులర్పించారు.


ఎండాడలో 2వేల అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ


78 అడుగుల జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న సాయి రవీంద్ర పాఠశాల విద్యార్థులు


ముత్తంశెట్టి క్యాంపు కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఆడ కొండలపై జెండాకు సెల్యూట్ చేస్తున్న కృష్ణాపురం రెల్లి కాలనీ యూత్


జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు


మధురవాడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సబ్ రిజిస్ట్రార్ మోహనరావు

తగరపువలస: స్వాతంత్య్ర దినోత్సవాన్ని నియోజ కవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన జంక్షన్లలో మువ్వన్నెల పతాకాన్ని ఎగరవేశారు.

- చిట్టివలస జెడ్పీ బాలికల హైస్కూల్‌లో పీఏస్ఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, ప్రధానో పాధ్యాయిని రోజామణి పతాకావిష్కరణ చేశారు.
- చిట్టివలస ఎస్‌బీఐ బ్రాంచ్ వద్ద సీనియర్ మేనేజర్ వి.శ్రీనివాస్ పతాకావిష్కరణ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. బ్యాంకు లోకల్ సెక్రటరీ టి.నారాయణ బ్యాంకు పెన్షనర్ ఉద్యోగులు ఢాకా భాస్కరరావు, బండారు ఎల్లాజీరావు, పందిరి ఈశ్వరరావులను సత్కరించారు. తగరపువలస ఎస్‌బీఐ బ్రాంచ్ వద్ద ముద్దాడ ప్రభాకరరావు పతాకావిష్కరణ చేశారు.
- చిల్లపేటలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠ శాలలో చైర్మన్ షేక్ షర్మిల, ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు వేడుకలు నిర్వహించారు.
- సంగివలస ఆటో స్టాండ్ వద్ద సిటూ నాయకులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి,ఎస్.అప్పలనాయుడు, నీలాటి రాము ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.
- భీమిలి మండలం టి.నగరపాలెం సచివాలయం వద్ద సర్పంచ్ పొట్నూరు ఛాయాగౌతమి, రేఖవాని పాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు.
- అంబేడ్కర్ కూడలిలోని కాంగ్రెస్ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన వేడుకలలో నాయకులు కైలాస్‌రెడ్డి, బాబయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- గాంధీబొమ్మ వీధిలో సాయి రవీంద్ర పాఠశాల చైర్మన్ కృష్ణ, ప్రిన్సిపాల్ సతీష్ ఆధ్వర్యంలో 78 అడుగుల జాతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు.
- చిట్టివలస శారద పబ్లిక్ స్కూల్, విజడమ్ జూని యర్ కళాశాలలో కరస్పాండెంట్ చంద్రమౌళి, డైరెక్టర్ అనుపమ జ్యోతిర్మయి పతాకావిష్కరణ చేశారు. భీమిలి కేథరిన్ విద్యాసంస్థల్లో జరిగిన వేడుకలలో నేవల్ కమాండర్ నిఖిల్, చైర్మన్ ఆలీవర్ ఆర్ రాయ్, డైరెక్టర్ డాక్టర్ ఇవాంజలిన్ సుష్మితా రాయ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.
- చిప్పాడ జడ్పీహైస్కూల్, దివీస్ లేబరేటరీ, చెరకుపల్లి అవంతి, సంగివలస అనిట్స్ కళాశాలల్లోనూ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

2 వేల అడుగుల జెండాతో ర్యాలీ

కొమ్మాది: 8వ వార్డు జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం వానపల్లి శైలజ ఆధ్వర్యంలో విద్యార్థులు 2 వేల అడుగుల జాతీయ జెండాతో ఎండాడలో ర్యాలీ నిర్వహించారు. డీఈవో చంద్రకళ హాజరయ్యారు.

- బీచ్ రోడ్డు రుషికొండలోని గిరిజన సాంస్కృతిక పరిశోధనా శిక్షణ భవన్‌లో ఈడీ మందా రాణి జెండాను ఆవిష్కరించారు.
- కాపులుప్పాడకు చెందిన దుంప శ్రీనివాసరెడ్డి అనే యువకుడు తన ద్విచక్రవాహనానికి భారీగా జెండాలను ఏర్పాటు చేసి ర్యాలీగా కాపులుప్పాడ నుండి ఆర్‌కే బీచ్, ఆర్‌కే బీచ్ నుండి భీమిలి వరకు వెళ్లారు. 18 సంవత్సరాల నుండి ఇలా స్వాతంత్య్ర దినోత్సవం నాడు జెండాలతో ర్యాలీగా వెళ్తూ పిల్లల్లో దేశ భక్తిపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.
- ఎండాడలోని సెయింట్ లూక్స్ కాలేజీ ఆఫ్ నర్సింగ్‌లో విద్యార్థులకు క్రీడలు, నృత్యం, పాటలు, వ్యాస రచన, రంగోలి వంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు కళాశాల కరస్పాండెంట్ ఎమ్. ప్రీతమ్ లూక్ బహుమతులు అందజేశారు.

జోనల్ కార్యాలయంలో..

మధురవాడ: జీవీఎంసీ జోన్–2 కార్యాలయంలో జెడ్సీ శైలజావల్లి, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ ఎస్. మోహనరావు త్రివర్ణ పతాకాలు ఎగరవేశారు.

- చంద్రంపాలెం జెడ్పీ హైస్కూల్లో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ గుదే అచ్యుతరావు పతాకావిష్కరణ చేశారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎస్‌వీఎస్ సోమయాజులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన కవాతు విశేషంగా ఆకట్టుకుంది.
- రైల్వే మాజీ కార్మిక నాయకుడు మహదేవ అప్పారావు జెండా ఎగరవేశారు.
- చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మధురవాడ పంచాయతీ మాజీ పర్సన్ ఇన్‌చార్జి పిళ్లా లక్ష్మణ జెండా ఎగురవేశారు.
- మధురవాడ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సీనియర్ నాయకుడు జగన్మోహన్ చౌదరి జెండా ఎగరవేశారు.
- 5వ వార్డు స్వతంత్రనగర్, గాంధీనగర్, హుద్‌హుద్ కాలనీ, ఆర్‌జీకే తదితర ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ మొల్లి హేమలత పతాకావిష్కరణ చేశారు.
- జీవీఎంసీ 5వ వార్డు కార్యాలయం వద్ద శానిటరీ ఇన్‌స్పెక్టర్ కాకర శ్రీను, సీపీఐ కార్యాలయం వద్ద సత్యనారాయణ, స్వతంత్రనగర్‌లో శ్రీ భవానీ భవన నిర్మాణ కార్మిక సంఘం జెండాను సీఐటీయూ నాయకుడు రాజ్‌కుమార్ ఆవిష్కరించారు.
- గ్రీన్ డేల్ స్కూల్లో నిర్వహించిన వేడుకల్లో వీసీసీఐ అధ్యక్షుడు ఎం. సుదర్శన్ స్వామి పతాకావిష్కరణ చేశారు. వీసీసీఐ మహిళా విభాగం అధ్యక్షురాలు సంధ్య గోడే, పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎస్‌పీ రవీంద్ర, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.విజయ రవీంద్ర పాల్గొన్నారు.

భీమిలిలో..

భీమునిపట్నం: భీమిలిలో మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం వద్ద నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నాలుగో వార్డు కార్పొరేటర్ దౌలుపల్లి కొండ బాబు, మూడో వార్డు పార్టీ అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, నాయకులు అక్కరమాని రామునాయుడు, బింగి హరికిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఎగురవేశారు.
- జోనల్ కార్యాలయం వద్ద జెడ్సీ కనకమహాలక్ష్మి, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ డి.రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- సబ్ రిజిస్ట్రార్ గోపీచంద్, తహసీల్దారు పైల రామారావు తమ కార్యాలయాల్లో జెండా ఎగరవేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణుమూర్తి జెండా ఆవిష్కరించారు.

బక్కన్నపాలెం పోలీస్ శిక్షణ కేంద్రంలో..

పీఎం పాలెం: బక్కన్నపాలెం ఏపీఎస్‌పీఎఫ్ పోలీస్ శిక్షణ కేంద్రంలో 16వ బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ సీహెచ్‌వీఎస్ పద్మనాభరాజు జెండా ఎగరవేశారు. బెటాలియన్ సిబ్బంది కవాతు నిర్వహించారు.

- శిల్పారామం జాతరలో స్థానిక పరిపాలన అధికారి టి. విశ్వనాథరెడ్డి జెండా ఎగరవేశారు
- పీఎం పాలెం లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రామకృష్ణ జాతీయ పతాకం ఎగరవేశారు.
- సాంకేతిక విద్యాసంస్థలు ఎస్‌వీపీ లా కళాశాల, సిమ్స్, సీఎంటీ కళాశాలలో వేడుక నిర్వహించారు.

పద్మనాభం: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కంటుబోతు రాంబాబు జెండా ఎగరవేశారు. ఎంపీడీవో బి.శైలజ, సూపరింటెండెంట్ పి.రాధ, వైఎస్సార్‌సీపీ నాయకుడుసన్యాసినాయుడు పాల్గొన్నారు.

- తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.ఆనంద్ కుమార్, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ సి.హెచ్. శ్రీధర్ జెండా ఎగర వేశారు.

ఆడ కొండలపై పతాకావిష్కరణ

పద్మనాభం: కృష్ణాపురంలోని ఆడ కొండలపై ఇదే గ్రామ రెల్లి కాలనీ సభ్యులు తొమ్మిది మంది గురువారం జాతీయ జెండా ఎగర వేశారు. సుమారు 60 అడుగుల ఎత్తు ఉన్న ఈ కొండను వీరు అధిరోహించి, జెండా ఎగర వేశారు.

కొమ్మాది: 6వ వార్డు సేవానగర్‌లో రెల్లి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సీఐ సోమరాజు, డా. ఆడమ్స్, అసోసియేషన్ సభ్యురాలు లలిత పాల్గొని జెండా ఆవిష్కరించారు.


చిట్టివలస ఎస్‌బీఐ బ్రాంచ్ వద్ద వేడుకల్లో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్


టి.నగరపాలెం గ్రామ సచివాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ ఛాయాగౌతమి


చిల్లపేటలో పతాకావిష్కరణ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


సంగివలస ఆటోస్టాండ్ వద్ద ఆటో కార్మికుల వేడుకలు


జెండాను ఆవిష్కరిస్తున్న ఈడీ మందా రాణి


బైక్‌పై ప్రచారం చేస్తున్న దుంప శ్రీనివాసరెడ్డి


గ్రీన్‌డేల్ స్కూల్లో నిర్వహించిన పెరేడ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న అతిథులు


చంద్రంపాలెం జెడ్పీ హైస్కూల్లో జెండావందనం చేస్తున్న పాఠశాల కమిటీ చైర్మన్, హెచ్‌ఎం


జోనల్ కార్యాలయం వద్ద జెండావందనంలో పాల్గొన్న జెడ్సీ కనకమహాలక్ష్మి


సంగివలస వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న మంగరాజు


పోలీస్‌స్టేషన్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ రమేష్ తదితరులు


పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది


శిల్పారామంలో జెండా ఎగరవేస్తున్న ఏవో . వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సీనియర్ సిటిజన్లు.


బక్కన్నపాలెంలోని ఏపీఎస్‌పీఎఫ్ 16వ పోలీస్ బెటాలియన్‌లో ..


పద్మనాభం మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగర వేస్తున్న ఎంపీపీ రాంబాబు

క్లుప్తంగా

గ్రామీణ వైద్యులకు డిజిటల్ సభ్యత్వ సర్టిఫికెట్లు

తగరపువలస: ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆనందపురం మండలం వేములవలస కార్యాలయం వద్ద గురువారం డిజిటల్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యూరాలజీ వైద్యుడు సునీల్, గ్రామీణ వైద్యుల రాష్ట్ర ఫెడరేషన్ ముఖ్య సలహాదారుడు ఎస్.ఎల్.రావు మాట్లాడుతూ సంఘం ప్రారంభించిన 18 ఏళ్ల క్రితం ఇచ్చిన సభ్యత్వ సర్టిఫికెట్ల స్థానంలో నూతన టెక్నాలజీతో క్యూఆర్ కోడ్‌తో కూడిన సర్టిఫికెట్లు అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకుడు జంగం జోషి, జోనల్ కార్యదర్శి సుగుణేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరకుల పంపిణీ


నిత్యావసర సరకులు అందజేస్తున్న నిర్వాహకులు

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు మారికవలస ఆర్‌జీకే కాలనీలో ఎప్రా క్రిస్టియన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సియోను ప్రార్థనా మందిరంలో 50 మంది దివ్యాంగులకు గురువారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. బీజేపీ మైనార్టీ మోర్చా విశాఖ పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాతపూడి ప్రదీప్‌కుమార్, పాస్టర్లు సురేష్, డేవిడ్ రాజు తదితరులు వీరికి బియ్యం, పప్పులు ఇతర నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు పెద్దలు, సియోను ప్రార్థనా మందిరం సభ్యులు పాల్గొన్నారు.

యోగా మాస్టర్ కళాధరరావుకు గౌరవ డాక్టరేట్


కళాధరరావును గౌరవ డాక్టరేట్‌తో సత్కరిస్తున్న ఆర్టీసీ అధికారులు, సిబ్బంది

మధురవాడ: మధురవాడకు చెందిన యోగా మాస్టర్‌కు కేవీకే కళాధరరావుకు న్యూ ఢిల్లీ సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. మద్దిలపాలెం డిపోలో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఈయన యోగాలో శిక్షణనిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డులు, సత్కారాలు అందుకున్నారు. విశాఖలో గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ విశాఖపట్నం, విజయనగరం జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.రవికుమార్, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఐవీవీ దుర్గా ప్రసాద్, స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ సుధాబిందు, వర్క్స్ మేనేజర్ జీవీ లక్ష్మి తదితరులు ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సహచర సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌కు 'లక్ష్మీ' కళ


మెయిన్‌రోడ్డులో వ్యాపారాలతో రద్దీగా ఉన్న ప్రైవేట్ మార్కెట్ ప్రాంతం

తగరపువలస: స్థానిక ప్రైవేట్ మార్కెట్‌కు గురువారం శ్రావణ శుక్రవార శోభ వచ్చింది. రెండు రోజులుగా ప్రధాన రహదారి, డివైడర్లపై వ్యాపారాలతో రద్దీగా ఉంది. పూజా సామగ్రి, పండ్లు, పువ్వులు, స్వీట్లు, కొబ్బరికాయలు విక్రయించే చిరు వ్యాపారులతో పాటు వస్త్ర, బంగారు దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. పూజా సామగ్రి, పువ్వుల ధరలు ఆకాశాన్నంటినా వెనుకాడకుండా కొనుగోలు చేశారు. అమ్మవార్ల ఆలయాలను సుందరంగా అలంకరించారు. శుక్రవారం అమ్మవార్లకు కుంకుమ పూజలు, వ్రతాలతో పాటు ప్రసాదాల పంపిణీకి ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు


మంత్రి సత్యప్రసాద్ నుంచి సర్టిఫికెట్ అందుకుంటున్న ఎంపీడీవో అప్పలనాయుడు, ఆర్ఐ మణికంఠ, పంచాయతీ విస్తరణాధికారి రామారావు, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ మోహనరావు


దివీస్ జీఎం కోటేశ్వరరావు, భీమిలి ఎస్ఐ హరీష్

తగరపువలస: ఉత్తమ సేవలు అందించిన అధికారులకు పురస్కారాలు దక్కాయి. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నగరంలో గురువారం జరిగిన వేడుకల్లో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా సేవా పురస్కారాలు అందించారు.

- ఆనందపురం ఎంపీడీవో నీలం అప్పలనాయుడు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మణికంఠ, గ్రామ పంచాయతీ విస్తరణ అధికారి కెల్ల రామారావు అవార్డులు అందుకున్నారు.

సబ్ రిజిస్ట్రార్ మోహనరావుకు

మధురవాడ: మధురవాడ సబ్ రిజిస్ట్రార్ ఎస్.మోహనరావు మంత్రి సత్యప్రసాద్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు.

- మిద్దెలపై తోటలు, ఆర్గానిక్ వ్యవసాయంలో ప్రాచుర్యం పొందిన మధురవాడ టైలర్స్ కాలనీకి చెందిన బంగారు ఝాన్సీ జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్‌కుమార్ చేతులు మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

సామాజిక సేవా విభాగంలో దివీస్‌కు..

తగరపువలస: భీమిలి మండలం చిప్పాడ దివీస్ లేబొరేటరీ యాజమాన్యానికి సామాజిక సేవా విభాగంలో అవార్డు లభించింది. నగరంలో జరిగిన వేడుకల్లో మంత్రి సత్యప్రసాద్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా సంస్థ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావుకు ప్రశంసాపత్రం, మొమెంటో అందించారు. సంస్థ నుంచి వరహాలరెడ్డి, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

- భీమిలి ఎస్ఐ గంటా హరీష్‌కు ఉత్తమ సేవలు అందించినందుకు గాను కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆయనను సర్టిఫికెట్‌తో గౌరవించారు.


జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ నుంచి పురస్కారం అందుకుంటున్న బంగారు ఝాన్సీ

విజేతలకు కలెక్టర్ అభినందన




చిట్టివలస హైస్కూల్ హెచ్‌ఎం మురళీమోహన్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

తగరపువలస: భీమిలి మండలం చిప్పాడ జెడ్పీహైస్కూల్ నుంచి నేషనల్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన 8వ తరగతి విద్యార్థిని కొసన ఆదిలక్ష్మిని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అభినందించారు.

- చిట్టివలస జెడ్పీ హైస్కూల్లో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయుడు పొట్నూరు మురళీమోహనరావును కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అభినందించారు.
- చిట్టివలస జెడ్పీ హైస్కూల్ నుంచి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన అయిదుగురు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సొంత నిధుల నుంచి రూ.5వేలు వంతున అందించారు.

భరతమాతకు నృత్య నీరాజనం


కూచిపూడి నృత్యం ప్రదర్శిస్తున్న కళాకారులు

పీఎం పాలెం: స్వాతంత్య్ర దినోత్సవ వేళ భరతమాతకు నృత్య నీరాజనం సమర్పించారు కళాకారులు. శిల్పారామంలో గురువారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాకుళంకు చెందిన ఆశ్రిత కూచిపూడి నృత్య నికేతన్ ఆధ్వర్యంలో దేశభక్తి గేయాలు ప్రధాన అంశంగా నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.


విద్యార్థులకు నగదు, స్టేషనరీ పంపిణీ


ఆనందపురం కేజీబీవీలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

తగరపువలస: ఆనందపురం మండలం లొడగలవానిపాలెం ఎస్సీ కాలనీలో దళిత నాయకుడు సియ్యాద్రి రాంబాబు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు.

- ఆనందపురం జెడ్పీ హైస్కూల్లో గతేడాది పదో తరగతిలో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.1500, రూ.1000 వంతున సర్పంచ్ చందక లక్ష్మి ప్రోత్సాహకాలు అందించారు. ● ఉమా నారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేజీబీవీకి చెందిన పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. లొడగలవానిపాలెం మాజీ సర్పంచ్ బమ్మిడి సూర్యనారాయణ, గణిత ఉపాధ్యాయుడు వెన్ని భాస్కరరావు పదో తరగతితో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు వరుసగా రూ.1500, రూ.1000, రూ.500 నగదు అందించారు. గణితంలో నూరు మార్కులు సాధించిన చుక్క కల్యాణ్‌కు రూ.1000 అందించారు.
- జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.వెయ్యి వంతున సాయం అందించారు. ● తర్లువాడ ఎంపీపీ పాఠశాలలో ఓషియన్ ఫార్మసీ ఆధ్వర్యంలో చందక అప్పలరాజు 40 మంది విద్యార్థులకు టీషర్టులు అందజేశారు. ● గంభీరం పంచాయతీ బోయపాలెం జెడ్పీ హైస్కూల్‌లో ఓఎస్టీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దళాయి శివ 24 మంది విద్యార్థులకు మొమెంటోలు అందించారు. ● ఆనందపురంలో తమ్మిన అప్పలరాజు అయిదుగురు పారిశుధ్య కార్మికులకు రూ.1000 వంతున ఆర్థిక సాయం అందించారు.

స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ వితరణ


విద్యార్థులకు దుస్తులు అందిస్తున్న సీఐ రమేష్

భీమునిపట్నం: భీమిలిలో కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం కలిగొట్ల స్నిగ్ధశ్రీ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ డి. రమేష్ పాల్గొని, పేదలతో పాటు స్కూల్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. తాటితూరులో గ్రంథాలయం కోసం రూ. 20వేలు నిర్వాహకులకు అందించారు. చిట్టివలస అంబేడ్కర్ పాఠశాలకు 25 కుర్చీలు అందించడంతో పాటు మరి కొందరికి సాయం అందించారు. అనంతరం సీఐ రమేష్ మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఇది ఎంతో గొప్ప విషయమని అన్నారు.

అందాల జాబిలి.. భీమిలి పుస్తకావిష్కరణ

రచయిత పి.రాజేంద్రప్రసాద్ వర్మ రచించిన అందాల జాబిలి భీమిలి పుస్తకాన్ని సీఐ, ఫౌండేషన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ ఆర్ ఇంజినీరింగ్ ఎండీ శ్రీనివాస్, ఎంఈవో శివరాణి, ఫౌండేషన్ సభ్యులు కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కె. భానోజీరావు, కె.శ్రీనివాసరావు, స్నిగ్ధ శ్రీదేవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.